జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శుక్రవారం, జనవరి 30, 2025 పేజీలు: 7

భూగర్భ జల వనరులను కాపాడుకోవడం

# అందరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్




గద్వాల జనవరి 29(ప్రజా జ్యోతి ప్రతినిధి):భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని,నీటి ఎద్దడి నివారణకు భూగర్భ జల వనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.కేంద్రీయ భూగర్భ జల బోర్డు,జలశక్తి మంత్రిత్వ శాఖ,జల వనరులు,నదీ జలాల అభివృద్ధి,గంగా పునరుజ్జీవ విభాగం ఆధ్వర్యంలో గురువారం గద్వాల ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లాలోని సంబంధిత శాఖల ఇంజనీర్లు, క్షేత్ర, సాంకేతిక సహాయకులకు భూగర్భ జలాలను సంరక్షించుకోవడంపై నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.భూగర్భ జలాల సంరక్షణకు సంబంధిత శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తారని,వాటి ఫలితాలు క్షేత్రస్థాయిలో అమలు కావడానికి జల వనరులను కాపాడుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించి,నిర్వహించడానికి

యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు

# అవగాహన అవసరం

## నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



# పరీక్షల వేళ ఆత్మవిశ్వాసంతో చదవాలి

- దేవరకద్ర సాంఘిక సంక్షేమ గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్, జనవరి 29**
**( ప్రజా జ్యోతి బ్యూరో )**

పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఎలాంటి భయం, ఆందోళనకు లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో కష్టపడి చదవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. గురువారం దేవరకద్ర మండల కేంద్రంలోని



బూత్ స్థాయి నుంచే గెలుపు వ్యూహాలు

# సిద్ధం చేయాలి

- మున్సిపల్ ఎన్నికల్లో సమన్వయంతో పనిచేయాలి
- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్‌నగర్, జనవరి 29**
**( ప్రజా జ్యోతి బ్యూరో )**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) క్యాంపు కార్యాలయంలో మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్‌ల వారీగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సమావేశమై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. పార్టీ కోసం నిజాయితీగా పనిచేసిన వారికే, గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులకే టికెట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. టికెట్ రాలేదని ఎవరు నిరాశ చెందవద్దని, భవిష్యత్తులో పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు తగిన స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు.
మున్సిపల్ ఎన్నికల్లో




కార్పొరేషన్‌ను ముఖ్యమంత్రికి

# కానుకగా ఇస్తాం

- 60 డివిజన్లలో 50కి పైగా గెలుపే లక్ష్యం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- పార్టీ ఎంపిక చేసిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి : డీసిసి అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్



# పరీక్షల వేళ ఆత్మవిశ్వాసంతో చదవాలి

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల (బాలుర)ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, ఎస్ఎస్సీ పరీక్షలు జీవితంలో కీలకమైన దశ అని, చదువును ఎప్పుడూ నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. క్రమశిక్షణతో, ఆత్మవిశ్వాసంతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని ధైర్యం చెప్పారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, బోధన విధానం, తరగతుల నిర్వహణను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి ఎ--బి సెక్షన్ల తరగతి గదులను సందర్శించి బోధన ప్రక్రియను గమనించారు. అనంతరం ఇంటర్మీడియట్ ఎంపీసీ విద్యార్థులతో మాట్లాడుతూ వారు ప్రస్తుతం చదువుతున్న అంశాలు, ప్రాక్టికల్ ల్యాబ్ తరగతులు సక్రమంగా జరుగుతున్నాయా, భవిష్యత్తులో వారి లక్ష్యాలు ఏమిటనే విషయాలపై ప్రశ్నలు వేసి అభిప్రాయాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నిరంతరం కెరీర్ కౌన్సిలింగ్ అందిస్తున్నారా అనే అంశంపై ఉపాధ్యాయులను ప్రశ్నించిన కలెక్టర్, విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాల సాధనలో ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఎంతో కీలకమని తెలిపారు. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా చదువే బలమైన పునాదిగా నిలుస్తుందని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే అంశంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, పోషక విలువలు గల, రుచికరమైన ఆహారం అందేలా వంట సిబ్బంది అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లల ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. పదవ తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

### కార్పొరేషన్‌ను ముఖ్యమంత్రికి

# కానుకగా ఇస్తాం

మహబూబ్‌నగర్, జనవరి 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోందని, 60 డివిజన్లలో 50కి పైగా స్థానాలు గెలుచుకొని కార్పొరేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుకగా ఇవ్వడమే లక్ష్యంగా పనిచేస్తామని డిసిసి అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్,మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్ డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ ఎన్నికలు కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు మాత్రమే కాదని, మహబూబ్‌నగర్ భవిష్యత్తును నిర్దేశించే కీలక ఎన్నికలుగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందని, అందుకే రాబోయే మూడు సంవత్సరాలతో పాటు మరో ఐదు సంవత్సరాలు కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

75 సంవత్సరాల చరిత్రలో ఎవరూ చేయలేని అభివృద్ధి పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయిన తర్వాత సాధ్యమైందని తెలిపారు. మహబూబ్‌నగర్ ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని 603 కోట్ల రూపాయలతో నిర్మించేందుకు ముఖ్యమంత్రి స్వయంగా శంకుస్థాపన చేయడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. అలాగే విజన్--2047 లక్ష్యంగా 220 కోట్ల రూపాయలతో శాశ్వత తాగునీటి సమస్యకు పరిష్కారం చూపేందుకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయడం ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. విద్య, మౌలిక సదుపాయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మహబూబ్‌నగర్‌కు ఐఐఐటీ కళాశాల కేటాయించడం ద్వారా ఈ ప్రాంతాన్ని విద్యా హబ్‌గా మార్చే దిశగా అడుగులు పడుతున్నాయని అన్నారు. 600 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఈ కళాశాల కోసం తొలి దశలోనే 200 కోట్లతో పనులు ప్రారంభించడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. నగరంలో 150 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, వీధి లైటింగ్ తదితర అభివృద్ధి పనులు పూర్తయ్యాయని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని, ఎలాంటి జోక్యం ఉండదని వారు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారికంగా మూడు సర్వేలు నిర్వహిస్తుందని, ఎమ్మెల్యే వ్యక్తిగతంగా మరో రెండు సర్వేలు చేయిస్తానన్నారు. ప్రజల్లో విశ్వసనీయత, పార్టీపై నిబద్ధత, గెలుపు అవకాశాల ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేస్తామని తెలిపారు. పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన వారినే పరిగణనలోకి తీసుకుంటామని, స్వతంత్రంగా నామినేషన్ వేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణించబోమని స్పష్టం చేశారు. పార్టీ లైన్ అతిక్రమించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.

మేయర్, డిప్యూటీ మేయర్ ఎంపికపై తాను సూచనలు మాత్రమే చేయగలనని, తుది నిర్ణయం పీసీసీ, ఇన్‌చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటారని తెలిపారు. ఊహాగానాలతో వార్తలు రాయకూడదని మీడియాను కోరారు.

డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ నాయకత్వంలో మున్సిపల్ ఎన్నికల కోసం 8 కమిటీలను ఏర్పాటు చేసి, ఒక కుటుంబంలా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. మహబూబ్‌నగర్ భవిష్యత్తును మార్చే బాధ్యతతో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్.పి. వెంకటేష్, డీసీసీ ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, అమరేందర్ రాజు, ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి 29:నారాయణపేట జిల్లాలోని మున్సిపాలిటీలలో నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించేలా అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువారం మద్దూర్,కోస్గి మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.నామినేషన్ల రెండో రోజు కావడంతో అభ్యర్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున, ముందస్తు ఏర్పాట్లు పూర్తిగా ఉండాలన్నారు.నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియలపై రిటర్నింగ్ అధికారులకు (ఆర్ఓలు) స్పష్టమైన సూచనలు ఇచ్చారు.అభ్యర్థుల సందేహాల నివృత్తికి హెల్ప్‌డెస్క్‌ను సమర్థంగా నిర్వహించాలని,నామినేషన్ పత్రాలు తెలుగు,ఇంగ్లీష్ భాషల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.అన్ని వార్డుల ఓటరు జాబితాలు కేంద్రాల్లో ఉండేలా చూడాలన్నారు. తొలి రోజు దాఖలైన నామినేషన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.వచ్చిన నామినేషన్లను వెంటనే స్కాన్ చేసి టీ-పోల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని కమిషనర్లకు సూచించారు.ఫ్రీ స్క్రూటినీ, హెల్ప్‌డెస్క్,నో-డ్యూస్ సర్టిఫికేట్ సెంటర్ల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.భద్రతా చర్యలలో భాగంగా నామినేషన్ కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని,అభ్యర్థితో పాటు ఒక ప్రతిపాదకుడు,ఒక సాక్షి మాత్రమే కేంద్రంలోకి అనుమతించాలని తెలిపారు.కోస్గి మున్సిపాలిటీలో స్ట్రాంగ్ రూమ్, బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్‌కు సంబంధించిన పత్రాల భద్రతను కలెక్టర్ పరిశీలించారు.స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు శ్రీకాంత్,నాగరాజు,మేనేజర్లు, ఇంజనీర్లు,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



## రెండవ రోజు నామినేషన్ వేసిన వంగ అనుష

**కొల్లాపూర్ జనవరి 29 ప్రజా జ్యోతి**

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చౌటబెట్ల 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసిన వంగ అనుష రాజశేఖర్ గౌడ్

కొల్లాపూర్ మున్సిపల్ చౌటబెట్ల 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా వంగ అనూష రాజశేఖర్ గౌడు బలపరచగా వంగ అనూష నామినేషన్ వేయడానికి గురువారం రోజు ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, యువకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



### యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు

# అవగాహన అవసరం

మద్దూరు మండల ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి 29:మద్దూర్ మండలంలో యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం మద్దూరు పట్టణంలోని మన గ్రోమోర్ సెంటర్ను, కోస్గి పట్టణంలోని పీ.ఏ.సీ.ఎస్ (పిఏసిఎస్) కేంద్రాన్ని ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా యూరియా బుకింగ్ యాప్ పనితీరును పరిశీలించి, రైతులు యూరియా ఎలా బుక్ చేసుకోవాలి, డీలర్లు సేల్స్ కన్ఫర్మేషన్ ఎలా చేయాలి అనే అంశాలపై రైతులు, డీలర్లకు అవగాహన కల్పించారు.యాప్ ద్వారా యూరియా సులభంగా బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని,ఎరువుల విక్రయాల్లో పారదర్శకత పెరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.డీలర్లు, ఆగ్రోస్, పీ.ఏ.సీ.ఎస్ నిర్వాహకులు రైతులకు ఆన్‌లైన్ ఎరువుల విక్రయ విధానంపై పూర్తి అవగాహన కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.నారాయణపేట జిల్లా, కోస్గి డివిజన్ పరిధిలో తగినంత యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, ఏ.డీ.ఏ రామకృష్ణ,డీలర్లు,ఆగ్రోస్, పీ.ఏ.సీ.ఎస్ ప్రతినిధులు,సిబ్బంది, పాల్గొన్నారు.

# బూత్ స్థాయి నుంచే గెలుపు వ్యూహాలు సిద్ధం చేయాలి

బీఆర్ఎస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించేలా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ పురపాలికలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మోసాలను గల్లీ గల్లీకి తీసుకెళ్లాలని అన్నారు. బూత్ స్థాయి నుంచి మున్సిపల్ స్థాయి వరకు పటిష్టమైన వ్యూహంతో ముందుకు సాగాలని, ప్రతి డివిజన్‌లో పార్టీ బలాన్ని మరింత పెంచాలని శ్రీనివాస్ గౌడ్ సూచించారు.ఈ కార్యక్రమంలో పుర ఎన్నికల పరిశీలకులు అలీ మస్కతి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

### భూగర్భ జల వనరులను కాపాడుకోవడం

# అందరి బాధ్యత

ప్రధానంగా ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందన్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక పెద్ద ఎత్తున ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మించి నది జలాలను ఒడిసి పట్టుకున్నట్టే, అంతరించిపోతున్న భూగర్భ జలాలను కాపాడుకునేందుకు ఇంకుడు గుంతలు,నీటి కుంటలు,తదితర నిర్మాణాలు ఉపయోగపడతాయన్నారు.జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో వేసవిలో నల్లాల ద్వారా నీటి సరఫరా తగ్గిపోతోందని అలాంటి సమయంలో భూగర్భ జలాలను వినియోగించుకోవడానికి అవకాశం ఉందన్నారు.విదేశాల్లో నీటి సంరక్షణకు అనుసరిస్తున్న పద్ధతులు సాంకేతికతతో ముడిపడి ఉంటాయని,మనదేశంలోనూ ఈ విషయంలో పెద్ద ఎత్తున అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలు,ఇలాంటి శిక్షణ కార్యక్రమంలో తెలుసుకున్న విషయాలు సద్వినియోగం చేసుకొని జిల్లాలో భూగర్భ జలాలను పెంచేందుకు సంబంధిత అధికారులు,సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ,కృష్ణ,తుంగభద్ర నదుల మధ్యన ఉన్న మన జోగులాంబ గద్వాల జిల్లాలో భూగర్భ జలాలను సంరక్షించుకోవడానికి నదుల నీటి వినియోగంపై పూర్తి అవగాహనతో ముందుకెళ్లాలన్నారు.జిల్లాలోని ప్రజలకు భూగర్భ జలాలను కాపాడుకునే విషయంపై శిక్షణ తీసుకున్న వారందరూ అవగాహన కల్పించాలని సూచించారు.సీజీడబ్ల్యూబి (సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు)రీజనల్ డైరెక్టర్ జ్యోతి కుమార్ మాట్లాడుతూ, సాంకేతికపరంగా భూగర్భ జలాలను కాపాడుకోవడం,వీటికి ఎదురయ్యే సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో తెలియజేయడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు.భూగర్భ జలాలను కాపాడుకునే విషయంలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని,ఫలితంగా భవిష్యత్తులో నీటి ఎద్దడిని నివారించేందుకు అవకాశం కలుగుతుందన్నారు.ఈ సందర్భంగా కేంద్రీయ భూగర్భ జలమండలి ఆధ్వర్యంలో ముద్రించిన బుక్లెట్లను,జిల్లా రీఛార్జ్ మ్యాపులను అతిథులు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సిజిడబ్ల్యూబి శాస్త్రవేత్తలు మాధవ్,వెంకటగిరి,యాదయ్య, జిల్లా భూగర్భ జల శాఖ డీడీ మోహన్,ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ అధికారులు ఐక్యతతో సేవలు అందించాలి

## –క్యాలెండర్ అవిష్కరణలో డా.శేఖర్

**నాగర్ కర్నూల్:జనవరి 29ప్రజా జ్యోతి**

నర్సింగ్ అధికారులు ఐక్యతతో తమ విధులునిర్వహించాలని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిసూపరింటెండెంట్ వి.శేఖర్ అన్నారు జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్ అసోసియేషన్ క్యాలెండర్ మరియు గోడపత్రికను ప్రభుత్వసాధారణ చిన్నపిల్లల విభాగ్యపతి డా.నరహరి,నర్సింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జానకి దేవి,ప్రధాన కార్యదర్శి ఎం.ఆనంద్ ఆధ్వర్యంలో2026 క్యాలెండర్,గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్ మాట్లాడుతూ రోగికి వైద్యుని తర్వాత అత్యంత సేవలందిస్తున్నది నర్సింగ్ అధికారులే అని,రోగులకు మెరుగైన వైద్య సేవ,చికిత్సలుఅందించేందుకు నర్సింగ్ అధికారుల తోడ్పాటుముఖ్యమని అన్నారు. 2026 సంవత్సరంలో నర్సింగ్ అధికారులు మరింత ఐక్యతతో ఉంటూ జిల్లాలోని రోగులకు సేవలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్పెర్సీ సుమన్,హెడ్ నర్సులు నిర్మల,అమూర్త, నర్సింగ్ అధికారులు,అసోసియేషన్ సభ్యులు యాదగిరి,మన్మోహన్ రెడ్డి,రాజశేఖర్,కేశవ్,అంజి, కిరణ్,రాజు,తదితరులు పాల్గొన్నారు.



# పశువుల సంక్షేమమే లక్ష్యం జిల్లాలో ఘనంగా పక్షోత్సవాలు






**గద్వాల జనవరి 29 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల్ జిల్లాలో జనవరి14 నుండి జనవరి31వరకు పశు సంక్షేమ పక్షోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ పక్షోత్సవాలలో భాగంగా గురువారం మల్దకల్ మండలం అమరవాయి గ్రామంలోని జెడ్ పి ఎచ్ ఎస్ పాఠశాలలో పశువుల సంక్షేమం,సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ విష్ణు,పాలవాయి పశు వైద్య అధికారి డా.ఉష,అమరవాయి సర్పంచ్ శ్రీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.జిల్లా పశు వైద్య ఢ పశుసంవర్ధక శాఖ అధికారి డా.జి.శివానంద స్వామి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ,ప్రతి భారత పౌరుడు పశువుల పట్ల కరుణ,దయ కలిగి ఉండాలని,జంతు హింసకు పాల్పడకూడదని సూచించారు.పెంపుడు పశువులకు విధిగా టీకాలు వేయించి,వ్యాధుల నుంచి కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలిపారు.ఇందుకోసం భారత రాజ్యాంగంలోని 51(ఏ)(జీ)ఆర్టికల్‌లో పశు సంక్షేమంపై ప్రత్యేకంగా ప్రస్తావన ఉందని వివరించారు.గద్వాల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.యు.ఆర్.రమేష్ మాట్లాడుతూ,ప్రతి పౌరుడు వన్యప్రాణులు,ప్రకృతి సంపదను పరిరక్షిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులు,గ్రామస్తులు,పాఠశాల అధ్యాపకులు,శాఖ సిబ్బంది ప్లే కార్డులు చేతబూని నినాదాలతో ర్యాలీ నిర్వహించి,ప్రజల్లో పశువుల సంరక్షణ,సంక్షేమంపై అవగాహన కల్పించారు.అనంతరం పశుసంవర్ధక శాఖ,పశు గణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో పశువులకు ఆరోగ్య పరీక్షలు, గర్భకోశ చికిత్సలు అందించారు.అమరవాయి సర్పంచ్ టి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ,పశుపోషకులు ఈ ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బి. రంగన్న, ఎక్స్ ఎంపిటిసి గోపాల్ రెడ్డి, సెక్రటరీ భాస్కర్, ధరూర్ మండల పశు వైద్య అధికారి డా. ఎన్. వెంకట్ రాజు, పశు వైద్య సిబ్బంది రాజేంద్ర, రాము, మధు, రామాంజనేయులు, గోపాలమిత్ర ఆంజనేయులు, పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12 న దేశవ్యాప్తంగా సమ్మె ఫోస్టర్ ను రిలీజ్ చేసిన ఎల్ఐసి బ్రాంచ్

**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 29:**

గద్వాల్ జిల్లా లో ఉన్నఎల్ఐసి బ్రాంచ్ ఆవరణలో గురువారం రోజున ఫిబ్రవరి 12న దేశవ్యాప్తం సమ్మె కారణంగా పోస్టర్ ను ఎల్ఐసి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి రంగారావు మరియు ఉద్యోగులు అందరూ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. బి.రంగారావు మాట్లాడుతూ..కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని విద్యుత్ సవరణ చట్టం 2025,వి బి జి రామ్ జి చట్టం విత్తన సవరణ బిల్లు ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించాలని కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర రాష్ట్ర కార్మికుల సంఘాల పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో మన గద్వాల జిల్లాలో ఉన్నటువంటి మొత్తం కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని రంగారావు కోరినారు. కార్మికులు ఉద్యోగులు ప్రజలు ప్రజాతంత్ర వాదులు ప్రజా సంఘాలు ఈ సమ్మెకు సంపూర్ణం మద్దతు ఇవ్వాలని కోరుతున్నాము. 2025 శీతాకాల పార్లమెంటు సమావేశాలు ముగిసే సమయంలో హడావుడిగా మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ నోటిఫై చేసింది.గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబిజి రామ్ ది స్కీమ్ తెచ్చి రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపుతున్నది.కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ం అమలుతో 40 కోట్ల సంఘటిత అసంఘటిత కార్మికులు వారి కుటుంబాలు చితికిపోయే కార్పొరేట్ల లాభాలు ప్రోగేసుకోవడానికి మార్గం సుగమం చేస్తున్నారు.

అంతర్జాతీయ కార్మిక సంస్థ “ఐ ఎల్ ఓ” సిఫారసులను పూచిక పుల్లల తీసి పారేశారు. హైర్ అండ్ ఫైర్ పద్ధతిని తీసుకొచ్చి పర్మనెంట్ ఉద్యోగాలకు మంగళం పాడుతున్నారు అని బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి రంగారావు తెలియజేశారు.



# జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

## కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల జనవరి 29(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ సిబ్బందిని మొదటి ర్యాండమైజేషన్ ద్వారా కేటాయింపు ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.గురువారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్‌లో మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి మొదటి ర్యాండమైజేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలోని గద్వాల్,అలంపూర్,అయిజ,వడ్డేపల్లి మునిసిపాలిటీల్లో మొత్తం 77 వార్డులకు నిర్వహించనున్న ఎన్నికల కోసం 189 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.వీటిలో విధులు నిర్వర్తించడానికి పీఓలు 189,ఏపీఓలు189,ఓపీఓలు 567 మొత్తం 945 సిబ్బందిని మొదటి ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.ఒక్కో మున్సిపాలిటీకి ఎన్నికల కోసం అవసరమైన పోలింగ్ అధికారులను ర్యాండమైజేషన్ విధానంలో కేటాయించినట్లు తెలిపారు.పోలింగ్ కేంద్రాలకు పారదర్శకంగా ఎన్ఐసి సాఫ్ట్ వెర్ వినియోగిస్తూ ఆన్లైన్ లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎన్నికలను పరదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఎన్నికల సిబ్బంది రమేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోచేరికలు



**అలంపూర్,వడ్డేపల్లి (ప్రజాజ్యోతి )జనవరి 29:**

ఆలంపూర్ నియోజక వర్గం వడ్డేపల్లి మున్సిపాలిటీ కి చెందిన మాజీ కరణంచంద్రారెడ్డి కుమారుడు వెంకటేశ్వర రెడ్డి తన అనుచర వర్గంతో కలిసి గురువారం బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ కాంగ్రెసు పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలకడం జరిగింది.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వడ్డేపల్లి మండల అధ్యక్షుడు పైపాడు రామకృష్ణారెడ్డి, వడ్డేపల్లి పట్టణ అధ్యక్షుడు చిన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

# చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 29 (ప్రజా జ్యోతి)**


నారాయణపేట మండలం అపిరెడ్డి పల్లి గ్రామంలో గురువారంచేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరం విజయవంతం గా జరిగింది.రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు , చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ పోలీస్ వెంకట్ రెడ్డి,ఉప సర్పంచ్ అంజులమ్మ అనుమంతు,కు సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలీస్ వెంకటరెడ్డి,ఉప సర్పంచ్ అంజిలమ్మ హనుమంతు, చేయూత స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి టి మాధవ్, ఆప్తోమెట్రిక్ భాను ప్రసాద్, హైటెక్ మిషన్ సాయి కుమారి, సరోజినీ హాస్పిటల్ బొక్క కాశీనాథ్, బొక్క రాము, పోలీస్ నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# సదాశివపేట మున్సిపాలిటీ లో పోటీ చేసే కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థుల జాబితా విడుదల చేసిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**సదాశివపేట జనవరి 29 ప్రజాజ్యోతి:** సదాశివపేట మున్సిపాలిటీకి సంబంధించి కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థుల జాబితాను గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించి అభ్యర్థుల జాబితాను టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఖరారు చేసింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆదేశానుసారం గెలిచే వారికే టికెట్లు కేటాయించడం జరుగుతుందని. టిక్కెట్టు రా రానివారు నిరాశకు గురి కావద్దని కాంగ్రెస్ పార్టీలో అందరికీ న్యాయం జరుగుతుందని పార్టీ కేటాయించి నా అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. పట్టణంలోమొత్తం 26 వార్డులకు గాను, 25 వ వార్డులకు పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలను అధికారికంగా ప్రకటించారు.

వార్డు 1: పిల్లోడి విశ్వనాథం
వార్డు 2: ఎరుకల నర్సింహులు
వార్డు 3: రేణుక
వార్డు 4: ఎండీ. మోయిజ్
వార్డు 5: ఖుతేజా ఫాతిమా
వార్డు 7: పాతదొడ్డి అనిత
వార్డు 8: సిహెచ్. రేణుక
వార్డు 9: బి. అరుణ్ కుమార్
వార్డు 10: కండి నర్సింహులు గౌడ్
వార్డు 11: గోపి ప్రియాంక
వార్డు 12: పులిమామిడి మమత
వార్డు 13: పిల్లోడి భవాని
వార్డు 14: రాయపాడు స్వరూప
వార్డు 15: గౌసియా బేగం
వార్డు 16: కొత్తగొల్ల చంద్రశేఖర్
వార్డు 17: ఎండీ. షాజీ
వార్డు 18: ఆకుల నిఖిత
వార్డు 19: పట్లూరి రోజా
వార్డు 20: మునిపల్లి అంజమ్మ
వార్డు 21: ఎండీ. వాజీద్
వార్డు 22: పతనం విజయ లక్ష్మి



వార్డు 23: వానగంటి లక్ష్మి ప్రియ (ముగిటి లక్ష్మి ప్రియ)
వార్డు 24: ఎండీ. కలీమ్
వార్డు 25: కే. శంకర్ గౌడ్
వార్డు 26: కావులే హారిక

6వ వార్డు అభ్యర్థి ఎవరనేది పెండింగ్‌లో ఉంది. అభ్యరులందరూ తమ తమ వార్డులలో ప్రచారాన్ని వేగవంతం చేసే పనిలో నిమగ్నమయ్యారు. స్థానిక సమస్యల పరిష్కారం, పట్టణ అభివృద్ధిని ప్రధాన అజెండాగా చేసుకుని కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల బరిలోకి దిగుతోంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి. నియోజకవర్గ పెద్దలు ఆంజనేయులు. పార్టీ నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపల్ బరిలో రజిత పద్మశాలి


**సదాశివపేట జనవరి 29 ప్రజాజ్యోతి:** సంగారెడ్డి మున్సిపాలిటీలో రాజకీయ సందడి మొదలైంది. తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా యం రజిత పద్మశాలి పోటీ చేయబోతున్నారుఈ మేరకు పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో ఆమె పేరును ఖరారు చేయడం జరిగింది.రాజ్యాధికారమే లక్ష్యం రమేష్ యాదవ్ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికారపా అణగారిన వర్గాల గొంతుక అని పేర్కొన్నారు. ఆయన ప్రసంగంలోని ముఖ్యాంశాలు:

సమాన వాటా ఏ కులం జనాభా ఎంతో , ఆ కులానికి అంత రాజ్యాధికారం దక్కాలన్నదే మా పార్టీ సిద్ధాంతం.

ప్రజా సంక్షేమం: ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించడమే మా తొలి ప్రాధాన్యత.

రైట్ టు రీకాల్: ప్రజాప్రతినిధులు సరిగ్గా పనిచేయకపోతే వారిని వెనక్కి పిలిచే అధికారం రైట్ టు రీకాల్ ప్రజలకు ఉండాలని మేము పోరాడుతున్నాం.

అభ్యర్థన: ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే మా పార్టీ అభ్యర్థిని కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



పాల్గొన్న ముఖ్య నాయకులు

ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మైనార్టీ అధ్యక్షులు నవాజ్, టౌన్ అధ్యక్షులు రవికుమార్, నాయకులు యం రాజు, రాములు తదితరులు పాల్గొని రజిత పద్మశాలికి తమ మద్దతు ప్రకటించారు.

# మున్సిపల్ ఎన్నికల పర్యవేక్షణకు మీడియా సెంటర్ ప్రారంభం

## - ఎంసిఎంసి ద్వారా చెల్లింపు వార్తలు, సోషల్ మీడియా పర్యవేక్షణ : అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

**మహబూబ్‌నగర్, జనవరి 29 ( ప్రజా జ్యోతి బ్యూరో )** జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని మహబూబ్‌నగర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని రూమ్ నెం.120లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌తో పాటు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసిఎంసి)ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ గురువారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా మీడియా సెంటర్‌లో మీడియా ప్రతినిధులకు అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని అధికారులను సూచించారు.

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచార ప్రకటనలకు సంబంధించిన ఎన్నికల వ్యయాన్ని సకాలంలో లెక్కించడం జరగాలని సూచించారు. అలాగే సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అతిక్రమించిన పోస్టులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు మీడియా సహకారం ఎంతో అవసరమని, ఈ దిశగా అందరూ సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి పి.శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రా నాయక్, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపల్ బరిలో రజిత పద్మశాలి

**సదాశివపేట జనవరి 29 ప్రజాజ్యోతి:** సంగారెడ్డి మున్సిపాలిటీలో రాజకీయ సందడి మొదలైంది. తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా యం రజిత పద్మశాలి పోటీ చేయబోతున్నారుఈ మేరకు పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో ఆమె పేరును ఖరారు చేయడం జరిగింది.రాజ్యాధికారమే లక్ష్యం రమేష్ యాదవ్ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికారపా అణగారిన వర్గాల గొంతుక అని పేర్కొన్నారు. ఆయన ప్రసంగంలోని ముఖ్యాంశాలు:

సమాన వాటా ఏ కులం జనాభా ఎంతో , ఆ కులానికి అంత రాజ్యాధికారం దక్కాలన్నదే మా పార్టీ సిద్ధాంతం.

ప్రజా సంక్షేమం: ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించడమే మా తొలి ప్రాధాన్యత.

రైట్ టు రీకాల్: ప్రజాప్రతినిధులు సరిగ్గా పనిచేయకపోతే వారిని వెనక్కి పిలిచే అధికారం రైట్ టు రీకాల్ ప్రజలకు ఉండాలని మేము పోరాడుతున్నాం.

అభ్యర్థన: ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే మా పార్టీ అభ్యర్థిని కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

పాల్గొన్న ముఖ్య నాయకులు

ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మైనార్టీ అధ్యక్షులు నవాజ్, టౌన్ అధ్యక్షులు రవికుమార్, నాయకులు యం రాజు, రాములు తదితరులు పాల్గొని రజిత పద్మశాలికి తమ మద్దతు ప్రకటించారు.


## 12వ వార్డ్ కౌన్సిలర్ మామిడి మమత రాజు నామినేషన్ దాఖలు




**సదాశివపేట జనవరి 29 ప్రజాజ్యోతి:** సదాశివపేట మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా రెండో రోజు12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులిమామిడి మమత రాజు.11 వార్డ్ అభ్యర్థి వైద్యం గోపి ప్రియాంక పవన్ లు ఊరేగింపుగా బయలుదేరి స్థానిక దుర్గమ్మ మందిరంలో అమ్మవారిని దర్శించుకుని తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ. మల్లయ్య. గంట శివయ్య. అనిల్. సోమశేఖర్. తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఫోటో రైట్ అప్. దుర్గమ్మ మందిరం లో దర్శనం చేసుకున్న 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పులిమామిడి మమతా రాజు..

## సదాశివపేట మున్సిపల్ ఎన్నికల కేంద్రాన్ని పరిశీలించిన డి.ఎస్.పి సత్తయ్య.

**సదాశివపేట జనవరి 29 ప్రజాజ్యోతి:** ఈనెల 11న నిర్వహించే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా రెండవ రోజు మున్సిపల్ నామినేషన్ వేసే కేంద్రాన్ని సంగారెడ్డి డిఎస్పి సత్తయ్య విచ్చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ వేసే ఎన్నికల కేంద్రంలో ఎలాంటి జరగకుండా పగడ్బందీగా గస్తీ ఏర్పాటు చేయాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటేష్ వారి సిబ్బంది పాల్గొన్నారు



# నేటి నుండి రాంపూర్ మఠం బ్రహ్మోత్సవాలు

### శరణు గురువు విగ్రహ ప్రతిష్టాపనలు
### అంతర్రాష్ట్ర కాడెడ్ల బండలాగుడు పోటీలు



**నర్వ జనవరి 29 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండలం రాంపూర్ గ్రామం మఠం వద్ద శ్రీశ్రీశ్రీ శరణ శంకర సద్గురు శరణ శంకర శంకరసిద్దలింగ మహారాజు జాతర బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభమవుతున్నాయని నిర్వాహకులు నిర్వాహకులు నూతనంగా వచ్చి చేసిన శ్రీశ్రీశ్రీ ప్రభులింగ మహారాజు, ను పీఠాధిపతిగా నియమించబడ్డారు శుక్రవారం స్థానిక విలేకరులకు ఆయన తెలిపారు, 50 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ రాంపూర్ మఠం వద్ద గత 20 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఈ ప్రాంతంలో రాంపూర్ మఠం బ్రహ్మోత్సవాలు జాతర ఉత్సవాల అంగరంగ వైభవ్వేత్తంగా జరుగుతాయి, ఈ ఉత్సవాలను తిలకించేందుకు ఆంధ్ర కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ ల నుండి భక్తులు భారీ ఎత్తున సేవలను అందించి ఉత్సవాల్లో పాల్గొంటారు, ఈ సందర్భంగా జరిగే పూజా కార్యక్రమాలు శుక్రవారం ధ్వజారోహణ రుద్రాభిషేకం కలిస కలిశ పూజ గణపతి పూజ, తదితర ప్రత్యేక పూజలతో ప్రారంభం పడుతుంది అని తెలిపారు, ప్రస్తుతం మఠాధిపతిగా ఇదే విధంగా ఈ నెల 31న ఆదివారం అంతర్రాష్ట్ర ఒంగోలు జాతి ఎద్దుల బండలాగుడు పోటీలు జరగబడతాయన్నారు, ఇందులో సీనియర్ జూనియర్ విభాగాల కాడెద్దుల బండలాగుడు పోటీలు ఉంటాయని గెలుపొందిన వారికి ప్రత్యేక బహుమతులు అందజేస్తామన్నారు, ఇదేవిధంగా శ్రీశ్రీశ్రీ సద్గురు శరణ గురు, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఉంటాయన్నారు, ఈ ఉత్సవాలను తొలగించేందుకు మండల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు



# వైన్స్ షాప్ తనిఖీ చేసిన ఎక్సైజ్ అధికారులు






**కృష్ణ, జనవరి 29/ (ప్రజా జ్యోతి)**

మండలంలోని గుడెబల్లూర్ గ్రామం శివారిలో ఉన్న శ్రీ గురు రాఘవేంద్ర వైన్ షాప్‌ను ఎక్సైజ్ అధికారులు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైన్స్ షాప్‌లో నిల్వ ఉన్న మొత్తం మద్యం స్టాక్‌ను పరిశీలించారు, బుధవారం కొంతమంది వ్యక్తులు ఒక కార్టన్ బీరు కొనుగోలు చేసి తీసుకెళ్లిన అనంతరం, అందులోని రెండు బీర్ బాటిళ్లలో కల్తీ జరిగిందని ఆరోపిస్తూ సాయంత్రం సమయంలో వైన్ షాప్ వద్దకు వచ్చారు. ఈ విషయాన్ని గమనించి, ఎక్సైజ్ గ్రామంలో ఎస్ఐ శిరీషా ఆధ్వర్యంలో సంబంధిత వైన్ షాప్‌లో ఉన్న మొత్తం స్టాక్‌పై పూర్తిస్థాయి తనిఖీ నిర్వహించబడింది.

నిర్వహించిన తనిఖీలలో ఎక్కడా కల్తీ జరిగినట్లు ఎలాంటి ఆధారాలు ఆనవాళు లభించలేదనీ, వైన్ షాప్‌లలో కల్తీ మద్యం విక్రయానికి అనుమతి లేదని ఒకవేళ కల్తీ మద్యం విక్రయించినట్లు నిర్ధారణ అయినట్లయితే, సంబంధిత



వైన్ షాప్ లైసెన్స్‌ను రద్దు చేసి, నిబంధనల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది నిర్వాహకులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



## మాదిగ ఐక్యవేదిక వర్కింగ్ కమిటీ అధ్యక్షుడిగా కొప్పు అంజయ్య నియామకం

**వెల్దండ( ప్రజా జ్యోతి) జనవరి 29:**

వెల్దండ మండల మాదిగల ఐక్య వేదిక కార్యనిర్వహక కమిటీ అధ్యక్షుడిగా అజిలాపూర్ గ్రామానికి చెందిన కొప్పు అంజయ్య ను నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను మండల ఐక్య వేదిక వ్యవస్థాపక కమిటీ నాయకులు జయప్రకాష్, నక్కరకంటి శ్రీనివాస్, కొయ్యాల పుల్లయ్య, తక్కళ్ళపల్లి శేఖర్, గుద్దటి ప్రభాకర్, దార్ల కుమార్, తాండ్ర జంగయ్య, దుబ్బ నాగేష్ లు మాదిగల ఐక్య వేదిక నాయకులు గురువారం కొప్పు అంజయ్య కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాదిగల ఐక్యత మరియు అభ్యున్నతికి అధ్యక్షునిగా తనవంతు బాధ్యతను నిర్వహిస్తానని అన్నారు. అధ్యక్షునిగా అవకాశం ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్ము అంజయ్య, పోలే వెంకటయ్య, ఈదులపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 26వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా ముద్ద శశికళ నాగునాథ్...

**సదాశివపేట ఆంధ్రప్రభ జనవరి 29.**

పట్టణంలోని 26వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా ముద్ద శశికళ నాగనాథ్ గురువారం నామినేషన్లు దాఖలు చేశారు. వార్డు ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే ఐదు సంవత్సరాలు పాటు సేవకురలుగా పనిచేస్తూ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు.

ఫోటో రైటప్. 26వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ముద్ద శశికళ నాగనాథ్..

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరిన ఎండి లతీఫ్...

### పార్టీ కండువా కప్పి స్వాగతించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్..



**సదాశివపేట జనవరి 29 ప్రజాజ్యోతి:**

కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు లేనందునమాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లతీఫ గురువారం స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సమక్షంలో పార్టీలో చేరిన వారిని పార్టీ కండువా కాబట్టి పార్టీలోకి స్వాగతించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ మఠంబిక్షపతి. మాజీ కార్పొరేటర్ సప్పందేవ్. పెద్దలు కోడూరి అంజయ్య. కామెల్ అన్సారి. తదితర నాయకులు

ఫోటో రైట్ అప్. కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరుతున్న ఎండి లతీఫ్ ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

## మఖ్తల్ మున్సిపాలిటీలో రెండవ రోజు 40 నామినేషన్ దాఖలు

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 29 (ప్రజా జ్యోతి):**

మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ పర్వంలో భాగంగా రెండవ రోజు గురువారం రోజు సాయంత్రం వరకు 40 నామినేషన్ దాఖలు అయ్యాయి. మొదటిరోజు నాలుగు మొత్తం నలభై నాలుగు నామినేషన్ దాఖలైనట్టు మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ తెలిపారు. అయితే ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్,బిజెపి,తెరాస పార్టీలు 16 వార్డులలో పూర్తిస్థాయిగా నామినేషన్లు దాఖలు చేయలేదు బీఎస్పీ ఆరు వార్డులలో నామినేషన్లు దాఖలు చేయగా ఏఐఎంఎం అభ్యర్థి నామినేషన్లు దాఖలు చేశారు. అయితే ప్రధానంగా కాంగ్రెస్,బిజెపి పార్టీలో ఆశమావులు ఎక్కువగా ఉండడంతో పోటీ పడుతున్న అభ్యర్థులను అధిష్ఠానం అధ్యక్షతన ఒప్పించడం జరుగుతోందని సమాచారం బిజెపి పార్టీలో ఇప్పటివరకు 10 వార్డుల్లోనే నామినేషన్లు దాఖలు చేయగా తెరాస పార్టీ ఇంకా 11 వార్డులలో నామినేషన్ దాఖలు చేయాల్సి ఉంది. బీఎస్పీ ఆరు వార్డులలో నామినేషన్లు దాఖలు చేశారు. ఇది ఇలా ఉండగా నామినేషన్ దాఖలు చేసిన వారిలో ఎవరు కూడా బీ ఫామ్ దాఖలు చేయలేదని అందరూ కూడా పార్టీల పేరుతో నా మనిషిలు దాఖలా చేస్తున్నారని మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ తెలిపారు.



# కెసిఆర్ కు సిట్ నోటీసు జారీ పై మఖ్తల్ లో బిఆర్ఎస్ నిరసన ర్యాలీ




-సీఎం దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 29 (ప్రజా జ్యోతి):**
రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నియామవాళి కొనసాగుతున్న వేళ ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ కు సీట్ నోటీసులు ఇవ్వడం సిగ్గుచేటని మఖ్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మండిపడ్డారు. గురువారం సాయంత్రం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని మాజీ శాసనసభ్యులు నివాసంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి,మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి దూదిమెట్ల బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తలతో కలిసి చిట్టెం నివాసం నుండి నారాయణపేట క్రాస్ రోడ్డు సర్కిల్ చౌరస్తా వరకు నల్ల బ్యాడ్జీలో ధరించి, నల్లజెండాలు పట్టుకొని, ప్లగాడులతో ర్యాలీ నిర్వహించి నారం పేట్ చౌరస్తాలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు.
చావు అంచులకు వెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని సాగించినందుకు కేసిఆర్ కు సిట్ నోటిసులు ఇస్తున్నారా? తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దినందుకు ఇస్తున్నారా సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన్నందుకు కేసిఆర్ కు సిట్ నోటీసులు అందించారా? అని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటుకు ఓటు కేసులో జైలుకు వెళ్లి వచ్చిన నిందితుడని అలాంటి వ్యక్తి అవినీతి మచ్చలేని వ్యక్తి కేసీఆర్ కు అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రతీకార చర్యలో భాగంగా సిట్ నోటీసులు జారీ చేయడం సిగ్గుచేటని ఆయన ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైఫేలాలను ఎండగట్టినందుకు మాజీ మంత్రి హరీష్ రావుకు నోటీసులు ఇచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టినందుకు కెటిఆర్ కు, మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కేసీఆర్ కు సీట్ నోటీసులు ఇచ్చిందని అన్నారు. ఇలాంటి నౌటీసులకు భయపడే నైజం బీఆర్ఎస్ నాయకులకు లేదని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు ఫోన్ ట్యాపింగ్ చేయటం లేదా అని ఆయన ప్రశ్నించారు. అక్రమ కేసులతో అణచివేయాలని చూస్తే ఈ రాష్టం అగ్ని గుండం అవుతుందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం హెచ్చరించారు. సిట్ నోటీసులకు సరైన సమాధానం చెప్తామని స్వచ్ఛంగా అధినేత బయటికి వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నరసింహ గౌడ్, బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్తా, మక్తల్ పట్టణ అధ్యక్షుడు చిన్న హన్మంతు, నాయకులు కొత్త కాపు గోవర్ధన్ రెడ్డి, జుట్ల శంకర్,ఈశ్వర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేట పట్టణంలో గ్రూప్ వన్ అధికారుల శిక్షణ

**--శిక్షణ తరగతుల నిర్వహణకు అన్ని సౌకర్యాలు కల్పించాలి**

**--శిక్షణ ఏర్పాట్లలో లోపాలు లేకుండా చూడాలి**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**






**అచ్చంపేట జనవరి 29( ప్రజా జ్యోతి)**
తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలే కొత్తగా ఎన్నికైన గ్రూప్--వన్ అధికారులకు ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు అచ్చంపేట పట్టణంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్లో , శిక్షణా తరగతులకు సంబంధించిన ఏర్పాట్లను గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు.ఒక విడతలో 150 మంది గ్రూప్--వన్ అధికారులు ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొననున్న నేపథ్యంలో, వారికి అవసరమైన వసతి, భోజన సౌకర్యాలు, శిక్షణ తరగతుల నిర్వహణకు అవసరమైన తరగతి గదులు, సమావేశ మందిరాలు తదితర ఏర్పాట్లను అచ్చంపేటలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా శిక్షణ తరగతుల నిర్వహణకు ఉపయోగించే గదుల సౌకర్యాలు, కూర్చోవడానికి సరైన వసతులు, విద్యుత్, తాగునీరు, శుభ్రత, భద్రత వంటి అంశాలపై అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు. అలాగే రాత్రి వసతి ఏర్పాట్లు, భోజన ఏర్పాట్ల నాణ్యత, వంటశాల నిర్వహణ, మరుగుదొడ్లు, మూత్రశాలల శుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. శిక్షణకు హాజరయ్యే గ్రూప్--వన్ అధికారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, అచ్చంపేట ఆర్డిఓ యాదగిరి, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## 2 వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రియాంక

కల్వకుర్తి, జనవరి 29 (ప్రజా జ్యోతి)
కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విస్లావత్ ప్రియాంక పేరును పార్టీ అధిష్టానం ఖరారు చేసింది దీంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమ్ముల శ్రీకాంత్ తో కలిసి గురువారం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రెండో వార్డ్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



## మండల కేంద్ర జడ్పీహెచ్ఎస్ పాఠశాల తనిఖీ.

**మధ్యాహ్నం భోజనం పై సర్పంచ్ పార్వతమ్మ ప్రత్యేక దృష్టి**



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ ఉప సర్పంచ్ మధుగని బాలపిరు యాదవ్ గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి సందర్శించారు ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా పరిస్థితులు మౌలిక వసతులపై వివరాలను తెలుసుకున్నారు.అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం తప్పనిసరిగా అందించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వారానికి మూడుసార్లు గుడ్లు అందించాలని నిర్వాహకులకు ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి భోజన పథకం అమలను ప్రత్యక్షంగా పరిశీలించారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెడ్మాస్టర్ ఆనంద రెడ్డి ఉపాధ్యాయులు మహేష్ శ్రీనివాసులు శంకర్ ప్రేమ నాయుడు సిఆర్పి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేతో కలిసి నామినేషన్ వేసిన చైర్మన్ అభ్యర్థి బృంగి రత్నమాల



**కల్వకుర్తి, జనవరి 29 (ప్రజా జ్యోతి )**
కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 7 వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి గురువారం నామినేషన్ వేశారు. ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి రత్నమాల ఆనంద్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించి కల్వకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీ సింగ్, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కొమగోని రవి గౌడ్, పడకంటి వెంకటేష్, ఉన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎన్నికైన పసుపుల నరసింహ

**కొల్లాపూర్ జనవరి 29 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయం ఆవరణలో మంత్రి జూపల్లి కృష్ణారావుకొల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్గా పసుపుల నరసింహను అధికారం గా ప్రకటించారు, కొత్తగా మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎన్నికైన పసుపుల నరసింహులను మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ కౌన్సిలర్లు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# చంద్రబండ తండాలో రేషన్ డీలర్ ను నియమించాలి...

### రేషన్ బియ్యం గ్రామంలోనే పంపిణీ చేయాలని మండల ఎమ్మార్వో కు వినతి పత్రం

**కొల్లాపూర్ జనవరి 29 ప్రజా జ్యోతి**

పెద్దకొత్తపల్లి మండలంలోని చంద్రబండ తండా గ్రామానికి నూతన డీలర్ షాపు మంజూరు చేయాలని గ్రామ ప్రజలు వారికి వినతి, ప్రభుత్వము పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని గ్రామంలోనే పంపిణీ చేయాలని కోరుతూ గురువారం రోజు గ్రామ ఉప సర్పంచ్ కేతావత్ శంకర్ నాయక్ గారి ఆధ్వర్యంలో మండల తహసీల్దారు యం శ్రీనివాసులుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఉమ్మడి మారేడుమాన్ దిన్నె గ్రామము నుండి మా గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ప్రభుత్వము పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం మారేడుమాన్ దిన్నె గ్రామ డీలర్ పంపిణీ చేయడతో మా గ్రామ వాసులు మరియు వృద్ధులు మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మా గ్రామంలో మొత్తం దాదాపుగా 176 రేషన్ కార్డులు ఉన్నాయి. కావున నూతనంగా రేషన్ షాపు మంజూరు చేయాలని తక్షణమే రేషన్ బియ్యం పంపిణీ మా గ్రామంలోనే ఇచ్చే ఏర్పాటు చేయాలని తహసీల్దారు గారిని గ్రామ



ప్రజలు కోరగా. తహసీల్దారు వెంటనే స్పందించి తక్షణమే మీ గ్రామంలో రేషన్ బియ్యం పంపిణీ చేస్తామని అలాగే నూతన రేషన్ షాపు కోసం అనుమతిని కోరుతామని తాసిల్దార్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో. గ్రామ నాయకులు వార్డు మెంబరు జరుపుల బుట్టి తారు నాయక్ కేతావత్ భాస్కర్ నాయక్ మూడావత్ బాలు నాయక్ కేతావత్ వేణుగోపాల్ జరుపుల నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కాదు.. రాజకీయ వేధింపులు

### -బిఆర్ఎస్, బిజెపి నేతల ఆరోపణ

చిన్నంబావి,జనవరి 29 (ప్రజా జ్యోతి):ప్రజా పాలన పేరుతో ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీల కార్యకర్తల గొంతులు నొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికార అండతో అక్రమ కేసులు పెట్టి వేధిస్తోందని బిఆర్ఎస్, బిజెపి నాయకులు ఆరోపించారు. చిన్నంబావి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అధికార మదంతో బిఆర్ఎస్, బిజెపి కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి రాజకీయంగా వేధింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. అధికార పార్టీ సర్పంచులు, నాయకులు ప్రతిపక్షంపై కక్ష సాధింపునకు పాల్పడుతున్నారని విమర్శించారు. కొప్పునూర్ గ్రామంలో ఫ్లెక్సీ చినిగిన ఘటనను రాజకీయంగా మలిచి, ప్రతిపక్ష పార్టీలైన బిఆర్ఎస్, బిజెపి నాయకులపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని తెలిపారు. ఫ్లెక్సీ చించిన వ్యక్తి నేనే చేశానని ఒప్పుకున్నప్పటికీ, అతనిపై కాకుండా మరో ముగ్గురు ప్రతిపక్ష కార్యకర్తలపై కేసులు పెట్టడం వెనుక రాజకీయ దురుద్దేశం స్పష్టంగా ఉందన్నారు. అధికార పార్టీ సర్పంచు ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ ఎలాంటి విచారణ చేయకుండానే కేసులు నమోదు చేశారని ఆరోపించారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా, ప్రతిపక్ష కార్యకర్తలపై కేసులు పెట్టడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా మారిందన్నారు. ఆరు గ్యారెంటీలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష సోషల్ మీడియా కార్యకర్తలపైన కూడా అక్రమ కేసులు పెట్టి హింసిస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై విచారణ పేరుతో కాలయాపన చేస్తూ, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిని



గాలికి వదిలేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం కుర్చీకి ఉన్న గౌరవాన్ని తగ్గించేలా అసభ్య పదజాలంతో ప్రతిపక్ష నేతలను దూషించడం తప్ప, తెలంగాణ రాష్ట్రానికి చేసిన అభివృద్ధి ఏమీలేదన్నారు. భయపడే ప్రసక్తే లేదు

ఎన్ని అక్రమ కేసులు పెట్టినా వాటిని చట్టపరంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. మీ అక్రమ కేసులకు ఎవరూ భయపడరని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు మిమ్మలను ప్రశ్నిస్తూనే ఉంటామని. అన్నారు ఈ కార్యక్రమంలో తగరం బాలకృష్ణయ్య, నంది నిరంజన్ రెడ్డి, ఉల్పాల బిచ్చారెడ్డి, దేగ శేఖర్ యాదవ్, తగరం కురుమయ్య, తగరం ఉగ్ర నరసింహ, మహేశ్వర్ రెడ్డి, సత్యారెడ్డి, తగరం నాగరాజు, హిట్లర్ నరసింహ, తగరం గోపాలు, తగరం శివ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన వంటల పోటీలో విజేతలకు బహుమతులు

### - కేజీబీవీ వంటకారుల ప్రతిభను అభినందించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్, జనవరి 29 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ --గ్రామీణం)లో ఈ నెల 18న నిర్వహించిన మధ్యాహ్న భోజన వంటల పోటీలో ప్రతిభ కనబరిచిన ఉత్తమ వంటకారులకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం కలెక్టర్ కార్యాలయంలో బహుమతులు అందజేసి సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న వంటకారుల్లో సృజనాత్మకతను పెంపొందించడం, పోషకాహారంపై అవగాహన కల్పించడం, వంట నైపుణ్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ వంటల పోటీలను నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. వివిధ ప్రభుత్వ పాఠశాలల నుంచి వచ్చిన వంటకారులు ఈ పోటీలో పాల్గొని తమ వంట ప్రతిభను న్యాయనిర్ణేతల ముందు ప్రదర్శించారు.

కొత్తచెరువు ప్రభుత్వ పాఠశాల, మహబూబ్‌నగర్ గ్రామీణానికి చెందిన బాలేశ్వరమ్మ మొదటి బహుమతి సాధించగా, కేజీబీవీ మహబూబ్‌నగర్ గ్రామీణానికి చెందిన భాగ్యలక్ష్మి రెండో బహుమతి, హన్వాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన అమృత మూడో బహుమతిని గెలుచుకున్నారు. విజేతలను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ వారి నిబద్ధత, కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పోషకమైన, నాణ్యమైన ఆహారం అందించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఇలాంటి అర్థవంతమైన కార్యక్రమాలను నిర్వహించిన నిర్వాహకులను ఆమె అభినందించారు. ఈ వంటల పోటీలో న్యాయనిర్ణేతలుగా జెడ్‌పిహెచ్ఎస్ ధర్మాపూర్‌కు చెందిన ఏజీపీసీ చైర్మన్ శ్రీదేవి, మహబూబ్‌నగర్ గ్రామీణ మండల విద్యాశాఖాధికారి కృష్ణయ్య, కేజీబీవీ మహబూబ్‌నగర్ గ్రామీణ ప్రత్యేక అధికారి సువర్ణతో పాటు ప్రాథమిక, ప్రాథమికోన్నత తరగతుల నుంచి ఇద్దరు చొప్పున నలుగురు విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భవనాల నిర్మాణానికి భూముల గుర్తింపు వేగవంతం చేయాలి

### - తహసీల్దార్లకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు



**మహబూబ్‌నగర్, జనవరి 29 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

జిల్లాలో ప్రభుత్వ భవనాల నిర్మాణానికి అవసరమైన భూములను వెంటనే గుర్తించి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో తహసీల్దార్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె ఈ సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యుత్ సబ్‌స్టేషన్లు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ), గ్రామ సబ్ సెంటర్లు తదితర ప్రభుత్వ భవనాల నిర్మాణానికి అనువైన భూములను గుర్తించాలని తెలిపారు. భూములు గుర్తించిన వెంటనే గ్రామసభలు నిర్వహించి, గ్రామసభ తీర్మానాలతో కూడిన పూర్తి ప్రతిపాదనలను సమర్పించాలని సూచించారు. కేవలం ప్రభుత్వ భూములు లేదా వివాదరహిత భూములనే ఎంపిక చేసి తాజా ప్రతిపాదనలు పంపాలని ఆమె స్పష్టం చేశారు. అనంతరం ఎంపిక చేసిన మండలాల్లో పైలట్ ప్రాతిపదికన చేపట్టిన భూభారతి భూసర్వే పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి భూస్వామి భూమి యొక్క ఖచ్చితమైన సరిహద్దులు, అక్షాంశ–రేఖాంశాలతో నమోదు చేయాలని సూచించారు. ఈ సర్వే పనుల కోసం లైసెన్సు పొందిన సర్వేయర్లను వెంటనే నియమించి, త్వరితగతిన సర్వే చేపట్టాలని సర్వే శాఖ అధికారులను ఆదేశించారు.

అదేవిధంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేయాలని తహసీల్దార్లకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఓటర్ల ధృవీకరణ కనీసం 90 శాతం, ప్రొజెనీ మార్కింగ్ 75 శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఆర్‌డీఓ నవీన్, అదనపు సర్వే అధికారి అశోక్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో మైనారిటీ యువకుల చేరికలు

**కల్వకుర్తి, జనవరి 29 (ప్రజా జ్యోతి)**

కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ ఖలీల్ ఆధ్వర్యంలో గురువారం కల్వకుర్తి పట్టణంలోని అబుబాకర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మైనార్టీ యువకులు భారీ ఎత్తున ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,నాగర్ కర్నూలు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్,ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్,లు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ప్రజాభివృద్ధి కాంక్షించే పార్టీకి మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు మద్దతు తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మనీలా సంజీవ్ యాదవ్, జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ మసూద్, రమాకాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మల్లేపల్లి జగన్, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ రేష్మ బేగం,మాజీ కౌన్సిలర్లు షేక్ ఏజాస్,గోరటి శ్రీనివాసులు,బాలునాయక్, నాయకులు చిన్న రాంరెడ్డి, చిత్తారి శ్రీనివాసులు,చిన్న, రాంపర్వతాలు,హనుమాన్ నాయక్, మైనార్టీ నాయకులు మక్బూల్,కుద్దూస్,రెహానా బేగం,ముక్తార్,సోఫీ,యాహియఖాన్, సిరాజ్, జహంగీర్, ఖలీల్,మాజీద్,సల్మాన్,షన్ను, పాల్గొన్నారు.

